


# కరపత్రం

SINCE 2014

బుధవారం నవంబర్ 13 2024 | సంపుటి :0 | సంచిక : 35 | - శివప్రసాద్, మేనేజింగ్ ఎడిటర్ | పేజీలు: 4

విశారాబాద్ జిల్లాలో అధికారులపై దాడి ఘటన..

## పోలీసుల అదుపులో 55 మంది



•ఔషధ(ఫార్మా) పరిశ్రమల ఏర్పాటుకు స్థలసేకరణ నిమిత్తం వికారాబాద్ జిల్లా దుద్యాల మండలం లగచర్ల గ్రామంలో నిన్న నిర్వహించ తలపెట్టిన గ్రామసభ రణరంగాన్ని తలపించింది.

2 లో



ఎమ్మెల్యేల ఫిరాయింపుల కేసు..

తీర్పు రిజర్వు చేసిన సీజే ధర్మాసనం

2 లో

# కలెక్టర్‌పై దాడి వెనుక

# ఎవరున్నారో తేలుస్తాం: మంత్రి శ్రీధర్‌బాబు

**పథకం ప్రకారం కొందరు రైతులను రెచ్చగొట్టి కలెక్టర్‌పై భౌతిక దాడికి పాల్పడేలా చేశారని మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు.**

హైదరాబాద్: పథకం ప్రకారం కొందరు రైతులను రెచ్చగొట్టి కలెక్టర్‌పై భౌతిక దాడికి పాల్పడేలా చేశారని మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. వికారాబాద్ జిల్లా దుద్యాల మండలం లగచర్ల గ్రామంలో సోమవారం జరిగిన ఘటనపై మంత్రి మీడియాతో మాట్లాడారు. "రైతులను సభాస్థలికి రాకుండా అడ్డగించారు. రైతుల వద్దకే వెళ్లి సమస్యలు తెలుసుకుందామని కలెక్టర్ ప్రయత్నించారు. కలెక్టర్‌పై దాడి ఘటనలో కుట్రదారులెవరో విచారణ చేస్తాం. ఉన్నతాధికారులను గ్రామంలోకి తీసుకెళ్లింది ఎవరనే దానిపై విచారణ జరిపిస్తాం. ప్రభుత్వ విధానాలను అడ్డుకునే ప్రయత్నాలు చేస్తే ఉపేక్షించం. అప్రజాస్వామికంగా దాడులు చేస్తే సహించం.




# అవినీతి.. కుంభకోణాల్లో

## కూరుకుపోయిన కాంగ్రెస్ ప్రభుత్వం:



2 లో

ఢిల్లీ: తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అవినీతి, కుంభకోణాల్లో కూరుకుపోయిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ (%ఖు=%) అన్నారు. రాష్ట్రానికి కేటాయించిన రూ.8,888 కోట్ల పనులపై కేంద్ర ప్రభుత్వం విచారణ జరపాలని డిమాండ్ చేశారు. అమృత్ టెండర్ల అవినీతిపై అన్ని ఆధారాలున్నాయని చెప్పారు. సీఎంగా ఉండి రేవంత్‌రెడ్డి అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారని ఆరోపించారు. రేవంత్ రెడ్డిపై చర్యలు తీసుకోవాలని కేంద్రమంత్రిని కోరామన్నారు. ఢిల్లీలో కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ.. అర్హత లేకపోయినా శోధా కంపెనీకి టెండర్లు కట్టబెట్టారని చెప్పారు. రూ.1,137 కోట్లకు సంబంధించిన పనులు ఆ కంపెనీకి ఇచ్చారన్నారు. 2021-22లో శోధా కన్‌స్ట్రక్షన్ నికర ఆదాయం రూ.2.2 కోట్లు మాత్రమేనని, అలాంటి కంపెనీకి రూ.800 కోట్ల టెండర్లు ఎలా చేస్తుందని ప్రశ్నించారు.



## నాలుగైదు నెలల్లో ఏఐ సిటీ నిర్మిస్తాం: మంత్రి శ్రీధర్‌బాబు

•ఏఐ రంగానికి పెద్దపీట వేస్తున్నామని, మరో నాలుగైదు నెలల్లో పీపీపీ విధానంలో ఏఐ సిటీని నిర్మిస్తామని ఐటీశాఖ మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు.

2 లో

## పంతాలకు పోవద్దని సీఎం రేవంత్‌రెడ్డికి అప్పుడే చెప్పా: ఎంపీ డీకే అరుణ

•ఫార్మాసిటీ విషయంలో పంతాలకు పోవద్దని గతంలోనే సీఎం రేవంత్‌రెడ్డికి సూచించినట్లు భాజపా ఎంపీ డీకే అరుణ అన్నారు.



2 లో

## శ్రీ రాజరాజేశ్వర స్వామివారిని దర్శించుకున్న హరీశ్‌రావు



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామివారిని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు మంగళవారం దర్శించుకున్నారు. స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. అంతకు ముందు ఆలయ అర్చకులు హరీశ్ రావుకు ఘన స్వాగతం పలికారు. స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. కాగా, మంగళవారం కోరుటల్లో ఉదయం 8 గంటలకు కోరుట్ల బీఆర్ఎస్ ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ ఆధ్వర్యంలో ప్రారంభమయ్యే రైతు పాదయాత్ర వెంకటాపూర్, మేడిపల్లి, తాటిపెల్లి, చల్‌గల్ మీదుగా జగిత్యాలకు చేరుకోనున్నది. చల్‌గల్ సమీపంలో హరీశ్ రావు పాదయాత్రకు సంఘీభావం తెలియజేసి, అక్కడి నుంచి జగిత్యాల జిల్లా కేంద్రానికి వచ్చి సమావేశం నిర్వహించనున్నారు. అనంతరం కలెక్టరేట్‌కు వెళ్లి వినతిపత్రం సమర్పించనున్నారు.

## రైతుల ఇష్ట ప్రకారమే భూసేకరణ జరగాలి

**గ్రామాల్లో పోలీసులను మోహరించడం దారుణం : ఈటల రాజేందర్**



2 లో

## గిరిజనులపై దాడుల చేయడం దుర్మార్గం

**మాజీ మంత్రి, ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్**



సీఎం రేవంత్ రెడ్డి సొంత నియోజకవర్గ కొడంగల్‌లోని లెగచెర్లలో గిరిజనులపై పోలీసులు దాడులు చేయడం అమానుషమని మాజీ మంత్రి, ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్ అన్నారు. మంగళవారం మహబూబాబాద్ పట్టణంలోని ఎమ్మెల్సీ నివాసంలో మీడియాతో మాట్లాడారు. హైదరాబాద్‌లో 13వేల ఎకరాల భూమి ఉండగా, ఇక్కడ కాదని కొడంగల్ నియోజకవర్గంలోని లగచర్లలో ఫార్మా కంపెనీ తీసుకొచ్చేందుకు రేవంత్ రెడ్డి ఎందుకు ఆరాటపడుతున్నారని ఆమె ప్రశ్నించారు. పచ్చని పొలాల మధ్య ఫ్యాక్టరీ పెట్టడం వల్ల పొల్యూషన్‌తో చుట్టుపక్క గ్రామాల ప్రజలకు ఇబ్బంది వాటిల్లుతుందని నిన్న అధికారులు పోతే రైతులు అడ్డగించారన్నారు. రైతుల బాధలను అర్థం చేసుకోకుండా అర్ధరాత్రి పోలీసులు వేల సంఖ్యలో వెళ్లి గిరిజనులను అరెస్టు చేసి కొట్టడాన్ని కొట్టడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం.

# గిరిజనులపై దాడుల చేయడం దుర్మార్గం

మొదటిపేజీ తరువాయి
నీ సొంత నియోజకవర్గంలోనే రైతులను మెప్పించలేని రేవంత్ రెడ్డి రానున్న రోజుల్లో రాష్ట్ర ప్రజలను ఎలా మెప్పిస్తారని ఆమె సూటిగా ప్రశ్నించారు. సీఎం రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి కావడం తెలంగాణ ప్రజలు చేసుకున్న పాపమా అని నిలదీశారు. ఎన్నికల ముందు హామీ ఇచ్చిన పథకాలను అమలు చేయకుండా కాలయాపన చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డికి ప్రజలే బుద్ధి చెప్పాలన్నారు. ప్రజలను ఇబ్బంది పెడుతున్న సీఎం రేవంత్‌పైనే కేసులు పెట్టాలన్నారు. రేవంత్ రెడ్డి సీఎం అయిన తర్వాత 11 నెలల కాలంలో ఇప్పటికీ 25 సార్లు ఢిల్లీ వెళ్లారని, ఆరోపించారు. ప్రజల సమస్యలు పక్కకు పెట్టి హైదరాబాద్ నుంచి ఢిల్లీకి, ఢిల్లీ నుంచి హైదరాబాద్‌కు చెక్కర్లు కొట్టడమే సరిపోతుందని విమర్శించారు. ఇప్పటికైనా లగచర్లలోని గిరిజన రైతులపై పెట్టిన కేసులను వెంటనే ఎత్తివేసి వారిని బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే రానున్న రోజుల్లో ఆందోళనలు ఉధృతం చేస్తామని ఆమె హెచ్చరించారు.

# రైతుల ఇష్ట ప్రకారమే భూసేకరణ జరగాలి

మొదటిపేజీ తరువాయి
భూసేకరణ రైతుల ఇష్టప్రకారం జరగాలని బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. కొడంగల్ చుట్టుపక్కల మండలాల్లో ఇంటర్నెట్ సేవలు, కరెంటు బంద్ చేసి వందల మంది పోలీసులను గ్రామాల్లో మోహరించి అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని చెప్పారు. కలెక్టర్, అధికారులపై దాడి చేయడాన్ని ఖండిస్తున్నామని, అయితే రైతులపై అక్రమ కేసులు పెడితే చూస్తూ ఊరుకునేది లేదని వెల్లడించారు. భూసేకరణ రైతుల ఇష్ట ప్రకారం జరగాలి తప్ప.. బలవంతంగా తీసుకునే అధికారం ప్రభుత్వానికి లేదన్నారు. గతంలో ముచ్చర్లలో ఫార్మా సిటీ కోసం భూములు సేకరించినప్పుడు ఆ సమయంలో ప్రతిపక్షంలో ఉన్న ఇదే కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకించదని ఆయన గుర్తుచేశారు. అప్పుడు వ్యతిరేకించిన రేవంత్ రెడ్డి.. ఇప్పుడు భూములు గుంజుకుని రైతుల నోట్లో మట్టికొట్టే ప్రయత్నం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులపై దాడిని ఖండిస్తున్నామని చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. దుద్యాల ఘటన ఘటన వెనుక రాజకీయ కుట్ర ఉందని చెప్పారు. దాడి వెనుక ఎవరున్నా సహించేది లేదని చెప్పారు. ఘటనపై పూర్తి విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు.

# నాలుగైదు నెలల్లో ఏఐ సిటీ నిర్మిస్తాం: మంత్రి శ్రీధర్‌బాబు

మొదటిపేజీ తరువాయి
**ఏఐ రంగానికి పెద్దపీట వేస్తున్నామని, మరో నాలుగైదు నెలల్లో పీపీపీ విధానంలో ఏఐ సిటీని నిర్మిస్తామని ఐటీశాఖ మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు.**

హైదరాబాద్: ఏఐ రంగానికి పెద్దపీట వేస్తున్నామని, మరో నాలుగైదు నెలల్లో పీపీపీ విధానంలో ఏఐ సిటీని నిర్మిస్తామని ఐటీ శాఖ మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. గ్లోబల్ లాజిక్ సాఫ్ట్‌వేర్ నూతన కార్యాలయాన్ని ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడారు.
"అన్ని రకాల పెట్టుబడులకు హైదరాబాద్ అనుకూలం. గ్లోబల్ క్యాపబులిటీ సెంటర్లు హైదరాబాద్‌లో నెలకొల్పుతున్నారు. పెట్టుబడిదారులకు ప్రభుత్వం తగిన తోడ్పాటునందిస్తోంది. బహుళజాతి కంపెనీలే కాకుండా ఎంఎస్‌ఎంఈలకు ప్రోత్సాహం అందిస్తున్నాం. ప్రస్తుతం ఐటీ ఎగుమతులు 12 శాతానికి చేరాయి. వచ్చే ఐదేళ్లలో 20శాతానికి ఐటీ ఎగుమతులను పెంచేలా ప్రణాళిక రూపొందించాం. ద్వితీయ, తృతీయ శ్రేణి నగరాల్లోనూ ఐటీ కంపెనీలు ఏర్పాటు చేసి యువతకు ఉపాధి కల్పిస్తున్నాం. స్కిల్ యూనివర్సిటీ ద్వారా యువతలో నైపుణ్యాలు పెంపొందిస్తున్నాం. మలేసియాలోని తెలుగువాళ్లు హైదరాబాద్‌లో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తిగా ఉన్నారు" అని మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు.

# అవినీతి.. కుంభకోణాల్లో

## కూరుకుపోయిన కాంగ్రెస్ ప్రభుత్వం: కేటీఆర్

మొదటిపేజీ తరువాయి
రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన టెండర్లు రద్దు చేయాలని కేంద్రమంత్రిని కోరామన్నారు. అమృత్ పథకం టెండర్లకు సంబంధించి వెబ్‌సైట్‌లో వివరాలు లేవని, కేంద్రం స్కీమ్‌లో అవినీతి జరిగితే ప్రధాని మోదీ ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. రాష్ట్రంలో ఆర్ఆర్ ట్యాక్ వసూలు చేస్తున్నారని ప్రధాని మోదీ స్వయంగా ఆరోపించారు. మరి ఎందుకు చర్యలు తీసుకోవడం లేదన్నారు. రేవంత్ తన బావమరిదికి అమృతం పంచి.. కొడంగల్ ఫార్మాతో ప్రజలకు విషం ఇస్తున్నారని చెప్పారు. కుటుంబ సభ్యులకు కాంట్రాక్టులు అప్పగిస్తే అధికార దుర్వినియోగం కాదా అని ప్రశ్నించారు.
తెలంగాణలో ఆర్ఆర్ ట్యాక్స్ వసూలు చేస్తున్నారని వెల్లడించారు. ఆర్ఆర్ అంటే రేవంత్ రెడ్డి, రాహుల్ గాంధీ ట్యాక్స్ అని చెప్పారు. రాహుల్, కాంగ్రెస్‌కు తెలంగాణ ఏటీఎంలా మారిందన్నారు. రాష్ట్రంలో తప్పులు జరుగుతున్నాయని ఆధారాలతో వివరాలు ఇస్తున్నామని తెలిపారు. అల్లుడి కోసం కొడంగల్‌ను బలిపెట్టే పరిస్థితి తలెత్తిందని చెప్పారు. అందుకే కొడంగల్‌లో తిరుగుబాటు మొదలైందన్నారు. రుణమాఫీ, రైతుబంధుకు డబ్బులు లేవంటున్నారు. మహారాష్ట్రలో సిగ్గులేకుండా రూ.300 కోట్ల తెలంగాణ సొమ్ముతో ప్రకటనలు ఇచ్చారని విమర్శించారు. పొంగులేటి కంపెనీకి రూ.4,300 కోట్ల పనులు అప్పగించారని చెప్పారు. రేవంత్ సర్కార్‌పై కేంద్రం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. సోనియా, చౌహాన్ సహా చాలా మంది పదవులు కోల్పోయారు. రేవంత్ రెడ్డి, పొంగులేటి పదవులు కూడా పోతాయన్నారు.
మేం ఢిల్లీకి వస్తే మీకెందుకు భయం అని కాంగ్రెస్ పార్టీని ఉద్దేశించి అన్నారు. ప్రధాన ప్రతిపక్షంగా తాము ఢిల్లీకి వస్తామని, దేశ ప్రజల దృష్టికి ప్రభుత్వ మోసాలను తీసుకొస్తామన్నారు. మీ ఆరోపణలపై మీకు నమ్మకం ఉంటే విచారణ జరిపించాలని తెలిపారు. తెలంగాణలో జరుగుతున్న అవినీతిపై ఎప్పటికప్పుడు ఢిల్లీకి వచ్చి ఎండగడతానన్నారు. తెలంగాణ నుంచి ఇతర రాష్ట్రాలకు డబ్బు వెళ్తున్నదని చెప్పారు. తెలంగాణ, మహారాష్ట్ర సరిహద్దుల్లో ఈసీ సెక్యూరిటీ పెంచాలన్నారు. రాష్ట్రంలో వసూళ్లు, బెదిరింపులు పెరిగాయని చెప్పారు.

# చైనా వీసా కేసు.. జగదీష్ టైట్లర్‌ను నిర్దోషిగా ప్రకటించిన కోర్టు



చైనా వీసా కేసులో కాంగ్రెస్ నేత జగదీష్ టైట్లర్, ఆయుధాల వ్యాపారి అభిషేక్ వర్మలకు భారీ ఊరట లభించింది. ఈ కేసులో వీరిద్దర్నీ దిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టు నిర్దోషులుగా ప్రకటించింది. కాంగ్రెస్ నేత లెటర్‌హెడ్‌తో నకిలీ లేఖను సృష్టించినట్లు నమోదైన కేసులో ఈ పరిణామం చోటుచేసుకుంది.ఓ చైనా టెలికాం కంపెనీ అధికారులకు వీసా నిబంధనల్లో సడలింపు ఇవ్వాలని అభ్యర్థిస్తూ అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్‌కు కాంగ్రెస్ నేత లేఖ రాసినట్లు ఆరోపణలు వచ్చాయి. అయితే, ఫోర్జరీ లెటర్‌హెడ్ ఉపయోగించారని పేర్కొంటూ నాటి హోంశాఖ సహాయ మంత్రి అజయ్ మాకెన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనిపై జగదీష్ టైట్లర్, అభిషేక్ వర్మలపై ఐపీసీతోపాటు అవినీతి నిరోధక సెక్షన్ల కింద అభియోగాలు నమోదయ్యాయి. దర్యాప్తు చేపట్టిన సీబీఐ.. ఆయుధాల వ్యాపారి అభిషేక్ వర్మతో కలిసి జగదీష్ టైట్లర్ కుట్ర పన్నారని ఆరోపించింది. చైనా టెలికాం కంపెనీని మోసం చేసేందుకు ప్రయత్నించినట్లు అనుమానించింది. ఇందులో టైట్లర్‌ను సూత్రధారిగా పేర్కొంది. ఈ కేసులో గతంలో అరెస్టైన టైట్లర్ బెయిల్‌పై బయటకు వచ్చారు.

# పంతాలకు పోవద్దని సీఎం రేవంత్‌రెడ్డికి అప్పుడే చెప్పా: ఎంపీ డీకే అరుణ

మొదటిపేజీ తరువాయి
వికారాబాద్: ఫార్మాసిటీ విషయంలో పంతాలకు పోవద్దని గతంలోనే సీఎం రేవంత్‌రెడ్డి కి సూచించినట్లు భాజపా ఎంపీ డీకే అరుణ అన్నారు. పట్టా భూముల జోలికి వెళ్లొద్దని హెచ్చరించినట్లు గుర్తు చేశారు. ఈ మేరకు వికారాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు.
"ఫార్మాసిటీ మాకొద్దని గతంలో రైతులు ధర్నా చేశారు. రైతులకు మద్దతుగా నేను ధర్నాకు వెళ్లినప్పుడు ప్రజలు స్వచ్ఛందంగా వచ్చారు. ప్రాణాలు పోయినా సరే.. ఫార్మాసిటీ ఏర్పాటును అడ్డుకుంటామని స్పష్టం చేశారు. ప్రభుత్వ భూముల్లో ఏవైనా పరిశ్రమలు పెట్టుకోమని రైతులు చెప్పారు. భూములు పోతే జీవనాధారాన్ని కోల్పోతామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఎంత ప్యాకేజీ ఇచ్చినా.. భూములు ఇవ్వబోమని ఆనాడే తేల్చి చెప్పారు" అని డీకే అరుణ తెలిపారు.

# ఓట్ల కోసం కుటుంబం త్యాగాన్ని మర్చిన ఖర్గే: యోగి ఘాటు వ్యాఖ్యలు



ముంబయి: కాంగ్రెస్ జాతీయాధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేపై ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. కేవలం ఓట్ల కోసం ఆయన కుటుంబ త్యాగాన్ని మర్చిపోయారంటూ ఆరోపించారు. మహారాష్ట్రలోని అమరావతిలో ఏర్పాటు చేసిన ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఆయన.. కాంగ్రెస్ నేతపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు.
ఖర్గే బాల్యంలో జరిగిన ఓ విషాద సంఘటనను గుర్తు చేస్తూ.. యోగి విమర్శలు గుప్పించారు. "భారత్‌లో బ్రిటీష్ వారి పాలన కొనసాగుతున్న సమయంలో హైదరాబాద్ సంస్థానం నిజాం పాలనలో ఉండేదన్న సంగతి తెలిసిందే. ఖర్గే కుటుంబం నివసించిన గ్రామం కూడా నిజాం ఆధీనంలో ఉండేది. నాడు హిందువులను లక్ష్యంగా చేసుకుని దాడులు జరిగాయి. అక్కడ జరిగిన అగ్ని ప్రమాదంలో ఆయన ఇల్లు కాలిపోయింది. ఖర్గే తల్లి సహా కుటుంబ సభ్యులంతా ప్రాణాలు కోల్పోయారు" అని యోగి తెలిపారు.
"ఈ సంఘటన ఖర్గేకు గుర్తుకు కచ్చితంగా గుర్తుకు ఉంటుంది. కానీ, ఈ విషయం గురించి ఆయన మాట్లాడరు. ఎందుకంటే.. ఈ ఘటనను ప్రస్తావిస్తే ఓ వర్గం వారి ఓట్లకు కాంగ్రెస్ దూరం అవుతుంది. అందుకే ఆయాన దాని గురించి ఏం మాట్లాడరు. ఓట్ల కోసం తన కుటుంబం చేసిన త్యాగాన్ని మర్చిపోయారు" అంటూ విమర్శలు చేశారు.
కాగా.. ఇటీవల ఓ కార్యక్రమంలో పాల్గొన్న మల్లికార్జున ఖర్గే కీలక వ్యాఖ్యలు చేశారు. కొందరు సాధువుల వేషధారణలో ఉంటూ రాజకీయాల్లోకి వచ్చారని.. కొందరు ముఖ్యమంత్రి బాధ్యతులు కూడా తీసుకున్నరాంటూ వ్యాఖ్యానించారు. దీనిపై తాజాగా స్పందించిన సీఎం యోగి ఆదిత్యనాథ్ కాంగ్రెస్ జాతీయాధ్యక్షుడిపై విరుచుకుపడ్డారు. ఇదిలా ఉండగా.. నవంబరు 20న మహారాష్ట్రలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. 23న ఫలితాలు విడుదల కానున్నాయి. ఈ నేపథ్యంలోనే ఆయా పార్టీలు ప్రచారాన్ని ముమ్మరం

# వికారాబాద్ జిల్లాలో అధికారులపై దాడి ఘటన.. పోలీసుల అదుపులో 55 మంది

మొదటిపేజీ తరువాయి
వికారాబాద్: ఔషధ(ఫార్మా) పరిశ్రమల ఏర్పాటుకు స్థల సేకరణ నిమిత్తం వికారాబాద్ జిల్లా దుద్యాల మండలం లగచర్ల గ్రామంలో నిన్న నిర్వహించ తలపెట్టిన గ్రామసభ రణరంగాన్ని తలపించింది. అధికారులపై గ్రామస్థులు దాడికి పాల్పడ్డారు. ఈ ఘటనలో పోలీసులు 55 మందిని అరెస్టు చేశారు. దుద్యాల, కొడంగల్, బోంరాస్‌పేట మండలాల్లో ఇంటర్నెట్ సేవలు నిలిపివేశారు. ప్రణాళిక ప్రకారమే దాడి జరిగినట్లు పోలీసులు గుర్తించారు. లగచర్లలో భారీగా పోలీసులు మోహరించారు.
ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న కొడంగల్ నియోజకవర్గంలో జరిగిన ఈ ఘటన రాష్ట్రవ్యాప్తంగా కలకలం రేపింది. ఏకంగా జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్, అదనపు కలెక్టర్ లింగ్యానాయక్, సబ్ కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్, కొడంగల్ ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ(కడా) ప్రత్యేకాధికారి వెంకట్‌రెడ్డిలపై ఆయా గ్రామాల రైతులు కర్రలు, రాళ్లతో దాడులకు యత్నించడంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. కలెక్టర్, అదనపు కలెక్టర్ త్రుటిలో తప్పించుకోగా కడా ప్రత్యేకాధికారి వెంకట్‌రెడ్డికి తీవ్ర గాయాలయ్యాయి. ఆయన్ను తప్పించేందుకు యత్నించిన డీఎస్పీ శ్రీనివాస్‌రెడ్డిపైనా దాడి జరిగింది.

ఉద్యోగుల విధుల బహిష్కరణ

ఔషధ పరిశ్రమలో భూసేకరణ చేపట్టాలని వెళ్లిన అధికారులపై దాడి ఘటనకు నిరసనగా.. రాష్ట్రవ్యాప్తంగా నల్లబ్యాడ్జీలతో ఉద్యోగులు నిరసనకు దిగారు. వికారాబాద్ జిల్లాలో ఉద్యోగులు విధులు బహిష్కరించి ఆందోళన చేపట్టారు.

# ఆ విషయంలో ప్రతిపక్షాలు పీహెచ్‌డీ చేశాయి: ప్రధాని మోదీ



మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ప్రధాని మోదీ.. ప్రతిపక్షాలపై మరోసారి నిప్పులు చెరిగారు.
ముంబయి: ప్రతిపక్షాలపై ప్రధాని నరేంద్రమోదీ మరోసారి విరుచుకుపడ్డారు. అభివృద్ధిని అడ్డుకోవడంలో వారు పీహెచ్‌డీ చేశారంటూ దుయ్యబట్టారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ.. చంద్రాపూర్‌లో నిర్వహించిన సభలో పాల్గొన్న ప్రధాని ఈ వ్యాఖ్యలు చేశారు. భాజపా,శివసేన, ఎన్‌సీపీ ప్రభుత్వం అధికారంలో ఉండటంతో మహారాష్ట్ర గత రెండున్నరేళ్లలో డబుల్ స్పీడ్‌తో అభివృద్ధి చెందిందన్నారు. అయితే.. అభివృద్ధిని అడ్డుకునేందుకు ప్రతిపక్షాలు ప్రయత్నిస్తున్నాయని ఆరోపించారు. "రెండున్నర ఏళ్లలో రాష్ట్రం వేగంగా అభివృద్ధి చెందడాన్ని ప్రజలంతా చూశారు. అత్యధిక విదేశీ పెట్టుబడులున్న రాష్ట్రం మహారాష్ట్ర. ఈ గడ్డపై 12 వందేభారత్ రైళ్లు నడుస్తున్నాయి. 100 రైల్వేస్టేషన్లను ఆధునికీకరించాం. నూతన విమానాశ్రయాలు కూడా అందుబాటులోకి వచ్చాయి" అని పేర్కొన్నారు.
"ఈ అభివృద్ధిని అడ్డుకునేందుకు ప్రతిపక్షాలు ప్రయత్నిస్తున్నాయి. ఈ విషయంలో కాంగ్రెస్ డబుల్ పీహెడీ చేసింది. ఆదివాసీ కమ్యూనిటీని విచ్ఛిన్నం చేయాలని ఆ పార్టీ కోరుకుంటోంది. మీ ఐక్యతను నాశనం చేయాలని యత్నిస్తోంది. కాంగ్రెస్ యువరాజు (రాహుల్ గాంధీని ఉద్దేశిస్తూ) విదేశాల్లోనూ ఇదే విషయం చెబుతున్నారు. హస్తం పార్టీ కుట్రను భగ్నం చేసేందుకు మనమంతా ఐక్యంగా ఉండాల్సిన అవసరం ఉంది" అని ప్రధాని మోదీ పిలుపునిచ్చారు.
కాగా.. రాష్ట్రంలో మరోసారి అధికారం సాధించేందుకు మహాయుతి కూటమి తీవ్రంగా యత్నిస్తుండగా..గెలిచేందుకు మహా వికాస్ అఘాడీ విశ్వ ప్రయత్నాలు చేస్తోంది. 288 మంది శాసనసభ స్థానాలు కలిగిన మహారాష్ట్రలో నవంబరు 20న ఒకేవిడతలో పోలింగ్ జరగనుంది. నవంబరు 23న ఫలితాలను ప్రకటించనున్నారు.

# ఎమ్మెల్యేల ఫిరాయింపుల కేసు.. తీర్పు రిజర్వు చేసిన సీజే ధర్మాసనం

మొదటిపేజీ తరువాయి



హైదరాబాద్: తెలంగాణలో పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేల అనర్హతకు సంబంధించిన కేసులో హైకోర్టులో మంగళవారం విచారణ ముగిసింది. అసెంబ్లీ కార్యదర్శి దాఖలు చేసిన అప్పీల్‌పై వాదనలు విన్న సీజే ధర్మాసనం తీర్పు రిజర్వు చేసింది. భారాస తరఫున సీనియర్ న్యాయవాది మోహన్‌రావు వాదనలు వినిపించారు. సింగిల్ జడ్జి తీర్పుపై అప్పీల్ చేసే అర్హత అసెంబ్లీ కార్యదర్శికి లేదన్నారు. అసెంబ్లీ కార్యదర్శి దాఖలు చేసిన అప్పీల్‌కు విచారణ అర్హత లేదన్నారు. అనర్హత పిటిషన్లపై స్పీకర్ సకాలంలో నిర్ణయం తీసుకోవాల్సి ఉందన్నారు. ఇరు వైపులా వాదనలు విని.. విచారణ ముగిస్తున్నట్టు ప్రకటించిన సీజే ధర్మాసనం తీర్పు

# అగ్రనేతల బ్యాగులు కూడా తనిఖీ చేస్తాం: ఈసీ

దిల్లీ: శివసేన (యూబీటీ) చీఫ్ ఉద్ధవ్ ఠాక్రే బ్యాగును తనిఖీ చేసిన విషయంపై కేంద్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాజీవ్ కుమార్ స్పందించారు. దేశంలోని అగ్ర రాజకీయ నేతలకు సంబంధించిన హెలికాప్టర్లలో కూడా సోదాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఎన్నికల నిబంధనల ప్రకారంగానే ఠాక్రే బ్యాగును పరిశీలించామన్నారు. 2024 లోక్‌సభ ఎన్నికల సమయంలోనూ బిహార్‌లో కొందరు నేతలు ఇదే విధమైన ఆరోపణలు చేశారని..కానీ ఆ సమయంలో భాజపా అధ్యక్షుడు జేపీ నడ్డా, కేంద్ర హోంమంత్రి అమిత్ షాలకు సంబంధించిన విమానాలు, హెలికాప్టర్లను తనిఖీ చేశామని ఎన్నికల అధికారులు వెల్లడించారు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఎటువంటి పక్షపాతం లేకుండా అందరు రాజకీయ నాయకుల హెలికాప్టర్లను తనిఖీ చేయాలని ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏజెన్సీలకు ఆదేశాలు ఇచ్చామన్నారు.
మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ప్రచారం కోసం యవత్మాల్‌కు వచ్చినప్పుడు ఎన్నికల అధికారులు తన బ్యాగ్‌ని తనిఖీ చేశారని శివసేన (యూబీటీ) చీఫ్ ఉద్ధవ్ ఠాక్రే సోమవారం పేర్కొన్నారు. శివసేన (యూబీటీ) నేతల ఇళ్లు, బ్యాగులు, హోటళ్లు, హెలికాప్టర్లను మాత్రమే ఎన్నికల సంఘం అధికారులు తనిఖీ చేస్తున్నారని..అధికార కూటమికి చెందిన ప్రముఖ నాయకుల విషయంలో ఈ నిబంధనలు పాటించట్లేదని ఆరోపించారు. ప్రధాని మోదీ, కేంద్రమంత్రి అమిత్ షా తదితర నేతల హెలికాప్టర్లు ఎప్పుడైనా తనిఖీ చేశారా? అని ఎన్నికల కమిషన్‌ను ప్రశ్నించారు. అధికారుల చర్యలను పలువురు శివసేన (యూబీటీ), ఇతర ప్రతిపక్ష నేతలు ఖండించారు.

# హిందూ న్యాయవాదిపై దుండగుల హత్యాయత్నం!

## తైకాండలో బ్లాక్ బెల్ట్ సాధించిన చింతకుంట గ్రామవాసి పైడిపాల తిరుపతి




**కొత్తపల్లి, నవంబర్ 12 కరపత్రం**
కరీంనగర్ జిల్లా కొత్తపల్లి మండలంలోని చింతకుంట గ్రామానికి చెందిన సీనియర్ కరాటే మాస్టర్ పైడిపాల తిరుపతి తైకాండలో బ్లాక్ బెల్ట్ సాధించారు. ఆదివారం హైదరాబాద్ లో జరిగిన తైక్వాండో కరాటే గ్రేడింగ్ టెస్ట్ లో ప్రతిభ కనబరచి బ్లాక్ బెల్ట్ ను కైవసం చేసుకున్నారు. బ్లాక్ బెల్ట్ ను తైకాండో కరాటే అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వి. ప్రవీణ్ కుమార్ తిరుపతికి అందజేశారు. ఈ సందర్భంగా పైడిపాల తిరుపతి మాట్లాడుతూ గత 20 సంవత్సరాల నుండి కరీంనగర్ ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో తాను వందలాదిమంది బాల బాలికలకు శిక్షణ ఇస్తున్న నని తాను తెలిపారు తన వద్ద శిక్షణ తీసుకున్న విద్యార్థిని విద్యార్థులు రాష్ట్రస్థాయి జాతీయస్థాయి పోటీల్లో మెడల్స్ సాధించారని, తైకాండ కరాటే క్రీడను జిల్లాలో బలోపేతం చేయడానికి తన వంతు కృషి చేస్తానని అన్నారు.

## వివేకానంద డిగ్రీ కళాశాలలో హుతాత్మా దివస్ రక్త వర్గీకరణ శిబిరం కార్యక్రమం

**కొత్తపల్లి, నవంబర్ 12 కరపత్రం**
విశ్వ హిందూ పరిషత్, బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో కరినగర్ లో నీ వివేకానంద డిగ్రీ కళాశాలలో రక్త వర్గీకరణ శిబిరం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా విహెచ్ పి జిల్లా కార్యదర్శి విద్య సాగర్ , బజరంగ్ దళ్ కరినగర్ జిల్లా కన్వీనర్ కన్నం శంకర్ మాట్లాడుతు 1528 సంవత్సరంలో అయోధ్య రామ మందిరాన్ని ధ్వంసం చేసి బాబర్ అక్రమ కట్టడం నిర్మించాడు "ప్రథమ కరసేవ" అక్టోబర్ 30, 1990 సందర్భంగా ఆ అక్రమ కట్టడంపై కాషాయ ధ్వజాన్ని ఎగరవేశారు రామ్ కుమార్ కొఠారి, శరత్ కుమార్ కొటారి సోదరులతో పాటు రామభక్తులు, ఈ విషయాన్ని సహించలేని అప్పటి ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి ములాయం సింగ్ యాదవ్ నవంబర్ 2, 1990 రోజున దౌర్జన్యంగా, అన్యాయంగా కాల్పులు జరిపితే వేలాది మంది రామభక్తులు చనిపోయారు, సరయూ నదిలో నీరు కు బదులుగా రక్తం ప్రవహించింది వారి త్యాగాలను స్మరిస్తూ అప్పటినుండి బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా"దధీచి మహర్షి" స్ఫూర్తితో నా దేశం- నా ధర్మం- నా రక్తం పేరుతో ఆ వీరుల త్యాగాలను స్మరిస్తూ బజరంగ్ దళ్ దేశ వ్యాప్తంగా రక్త దాన %డ% రక్త వర్గీకరణ శిబిరం చేయడం జరుగుతుందని అదేవిదంగా కరినగర్ జిల్లా లోనీ వివేకానంద డిగ్రీ కళాశాలలో రక్త వర్గీకరణ శిబిరం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఆ వీరుల త్యాగాల స్ఫూర్తితో యువతకు దేశ, ధర్మ రక్షణకై పోరాడాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో వివేకానంద డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ సిహెచ్ శ్రీనివాస్, ఎన్ఎస్ఎస్ ఇంచార్జ్ సాగర్, బజరంగ్ దళ్ జిల్లా కో- కన్వీనర్ గుజెంటి రాజేందర్, విహెచ్ పి నగర అధ్యక్షుడు రమేష్, బజరంగ్ దళ్ నగర రంజిత్, బజరంగ్ దళ్ నగర విద్యార్థి ప్రముఖ సంతోష్ , హరీష్ మరియు అఖిల్ చంద్, పాల్గొన్నారు.




## మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ని కలిసిన నియోజకవర్గ ప్రజలు



**కుత్బుల్లాపూర్ నవంబర్ 12 కరపత్రం**
మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం షాపూర్ నగర్ లోని తన నివాసం వద్ద పలువురు నాయకులు, పలు కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు, ప్రజలు మర్యాదపూర్వకంగా కలిసి, వివిధ కాలనీలలో సమస్యలపై వినతి పత్రాలు అందజేశారు. పలు వినతులు స్వీకరించిన మాజీ ఎమ్మెల్యే వాటి పరిష్కారం కోసం, కాలనీల అభివృద్ధి కోసం సత్వర చర్యలు తీసుకుంటామని వారికి హామీ ఇచ్చారు. పలువురు మాజీ ఎమ్మెల్యే కి పలు శుభకార్యాలకు సంబంధించిన ఆహ్వాన పత్రికలు అందజేశారు......

## రిటైర్డ్ ఆర్టీసి ఉద్యోగుల నమస్యల పరిష్కారానికి సంఘటితంగా ఉద్యమించాలి : కోటయ్య



**కరపత్రం కంటోన్మెంట్**
ఆర్టీసీసీలో పదవీ విరమణ పొందిన ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి సంఘటితంగా ఉద్యమించాలని తెలంగాణ రాష్ట్ర ఆర్టీసి రిటైర్డ్ ఉద్యోగుల అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.వి.కోటయ్య, బుచ్చిరెడ్డి, అధ్యక్షులు బి.ఎల్. నారాయణలు పిలుపునిచ్చారు. మంగళవారం సికింద్రాబాద్ పికెట్ గార్డెన్ లో నిర్వహించిన సమావేశానికి వారు ముఖ్య అతిథులుగా హాజరై ప్రసంగించారు. ఆర్టీసి సంస్థలో 30 సంవత్సరాల పాటు విధులు నిర్వహించి పదవీ విరమణ చేసిన ఉద్యోగుల సమస్యలు పరిష్కరించడంలో ఆర్టీసి యాజమాన్యం చిన్న చూపు చూస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్టీసి తార్నాక ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు రావాల్సిన బకాయిల సాధన కోసం కలిసి కట్టుగా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో 250 మంది రిటైర్ ఉద్యోగులు పాల్గొన్నారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా బి.ఎల్. నారాయణ, ప్రధాన కార్యదర్శిగా ఆర్.రాజశేఖర్ రెడ్డి, కోశాధికారిగా జి. బాలరాజు, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం.కిషోర్ కుమార్, ఉపాధ్యక్షులుగా కె. మధుసూదన్ రెడ్డి, ఎల్. వెంకట్ రెడ్డి, ప్రచార కార్యదర్శిగా ఇప్పల రాములు, సహాయ కార్యదర్శులుగా ఎల్.వెంకట్ రెడ్డి, ఎన్.వెంకటయ్యలతో పాటు మరో 8 మంది కార్యవర్గ సభ్యులుగా నియమితులైనట్లు బి.ఎల్. నారాయణ తెలిపారు.

**కరపత్రం ప్రతినిధి ఖైరతాబాద్**
నాంపల్లి కోర్టులో ప్రాక్టీస్ చేస్తున్నటువంటి న్యాయవాది శ్రీ కళ్యాణ్ గారి పై నిన్న ఉదయం కొందరు దుండగులు కత్తులతో దాడి చేసి గాయపరిచారు.శ్రీ కళ్యాణ్ గారు ఉదయం వాకింగ్ కు వెళ్లిన సమయంలో ఐమాక్స్ థియేటర్ దగ్గరలో కొందరు ఆగంతకులు, దుండగులు విచక్షణారహితంగా దాడి చేసారు.శ్రీ కళ్యాణ్ గారు చాకచక్యంగా కత్తిపోట్లను చేతులతో అడ్డుకున్నారు.ఈ ప్రయత్నంలో న్యాయవాదికి తీవ్ర గాయాలయ్యాయి.ఈ సంఘటనపై వెంటనే పోలీసులకు ఫిర్యాదు చెయ్యడం జరిగింది.హిందూ సంఘాల న్యాయవాదిగా పేరున్న శ్రీ కళ్యాణ్ పై హత్యా యత్నం జరగడంతో పోలీసులు వారి పద్ధతిలో స్పందించారు.శ్రీ కళ్యాణ్ గారిని లకిడికాపూల్ లోని గ్లోబల్ హాస్పిటల్ లో జాయిన్ చేసారు.ఈ సంఘటనతో మత ఉద్రిక్తతలు చెలరేగే అవకాశముందని పోలీసులు హత్యా యత్నం చేసిన వారిని దొంగలు అని,సెల్ ఫోన్ దొంగిలించడానికి వచ్చారని అంటున్నారు.పోలీసుల ఈ స్టేట్ మెంట్ సరికాదసొంగ్ రూట్లో ఎదురుగా వచ్చి హత్యాయత్నం చేసిన వారిని కాపాడే విధంగా పోలీసులు మాట్లాడడం సరికాదని విశ్వ హిందూ పరిషత్ రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీ రాం సింగ్ అన్నారు.సెల్ ఫోన్ దొంగల వద్ద కత్తులు కటార్లు ఎందుకు ఉంటాయి?ొంగలైతే కసిగా హత్యాయత్నం ఎందుకు చేస్తారని జనం



ప్రశ్నిస్తున్నారు.పోలీసుల ఈ బుజ్జగింపు డ్యూటీలతో శాంతి భద్రతలు కాపాడబడవు అని తోటి న్యాయవాదులు అంటున్నారు.ట్రీట్మెంట్ తీసుకుంటున్న న్యాయవాది శ్రీ కళ్యాణ్ గారిని గోషామహల్ బిజెపి శాసనసభ్యులు శ్రీ రాజాసింగ్ గారు పరామర్శించారు.ముత్యాలమ్మ గుడిపై దాడి చేసి విగ్రహాలు ధ్వంసం చేసిన ముస్లిం మతోన్మాదిని పిచ్చివాడని, ఇప్పుడు న్యాయవాదిపై హత్యా యత్నం చేసిన మతోన్మాదులను దొంగలు అని అంటూ, ఒక మతం వారిని కాపాడుతూ పోతే హిందూ పిచ్చివాళ్ళు,హిందూ దొంగలు కూడా బయలుదేరుతారు అని శ్రీ రాజాసింగ్ అన్నారు.పోలీసులు చెబుతున్న మాదిరే హిందువులు కూడా అదే భాషలో బదులు చెబుతారని శ్రీ రాజాసింగ్ అన్నారు.ఈ బుజ్జగింపుల వల్ల శాంతి భద్రతలు పరిరక్షించబడవు, పోలీసులు రాష్ట్ర ప్రభుత్వం ఈ మతోన్మాద కుట్రలను చేధించకపోతే అల్లర్లు చెలరేగుతాయని, ఆ పరిణామాలకు పోలీసులు, ప్రభుత్వం భాధ్యత వహించాలని హిందూ సంఘాల, న్యాయవాదుల అభిప్రాయంగా వినిపిస్తున్నది.ఇలాంటి దాడికి పాల్పడ్డ వారిని గుర్తించి వెంటనే అరెస్టు చేసి చట్టపరంగా శిక్షించాలని శ్రీ రాజాసింగ్ పోలీసులను,మరియు ప్రభుత్వాన్ని కోరడం జరిగినది.ఇలాంటి దాడులను న్యాయవాదులు ముక్తకంఠంతో ఖండించారు.

## ఫేక్ న్యూస్, ఫేక్ రిపోర్టర్ల పట్ల జాగ్రత్తగా ఉండండి.

**కరుణాకర్ మల్లిగారి, కరపత్రం ప్రతినిధి**

సోషల్ మీడియా ప్రమాదకరంగా మారిందని వరంగల్ కాకతీయ యూనివర్సిటీ జర్నలిజం డిపార్ట్మెంట్ హెచ్ ఓ డి శ్రీ సంగని మల్లేశ్వర్ గారు అన్నారు.వరంగల్ లో జరిగిన సదస్సులో "ఫాక్ట్ చేకింగ్ ఆఫ్ ఫేక్ న్యూస్" (తప్పుడు వార్తలపై తనిఖీ) అనే అంశం పై జరిగిన సదస్సులో గూగుల్ న్యూస్ ఇనిషియేటివ్ ఫాక్ట్ చెక్ ట్రైనర్ శ్రీ గోపగాని సప్తగిరి, అధ్యాపకులు శ్రీ కంజర్ల నరసింహ, శ్రీ పెరుమాండ్ల వెంకటేశ్వర్లు,డాక్టర్ శంకర్,డాక్టర్ చిరంజీవి మాట్లాడారు.ఫేక్ వార్తల వల్ల సమాజం లో అశాంతి ప్రబలుతున్నదని, ఫేక్ వార్తల వల్ల ప్రభుత్వాలే మారుతున్న పరిస్థితులు నెలకొన్నాయని శ్రీ మల్లేశ్వర్ గారు అన్నారు.జర్నలిజం విద్యార్థులకు




ఈ ఫేక్ వార్తలను పసిగట్టే టూల్స్ గురించి శ్రీ గోపగాని సప్తగిరి ప్రజెంటేషన్ ఇచ్చారు.సోషల్ మీడియాను ఫేక్ విలేఖరులు దుర్వినియోగ పరుస్తున్నారని వక్తలు మాట్లాడారు.విలేఖరులపై సమాజంలో తప్పుడు అభిప్రాయం నెలకొందని అన్నారు.వార్తా సంస్థలపట్ల సమాజంలో తక్కువ చూపు ఏర్పడిందని శ్రీ మల్లేశ్వర్ గారు విద్యార్థులతో అన్నారు.గాలి వార్తల పట్ల జాగ్రత్తగా ఉండాలని,అందుబాటులో ఉన్న టూల్స్ తో ఫాక్ట్ చెకింగ్ చేసుకోవాలని, అలాగే బ్లాక్ మెయిలర్లు గా రిపోర్టర్లపై పడ్డ అపవాదును తొలగించే కృషి చేయాలని సూచించారు.జర్నలిజం ఒక సామాజిక భాధ్యత అని, దాన్ని సమాజ క్షేమం కొరకు ఉపయోగించాలని భోధ చేసారు.జర్నలిజం తో డబ్బు దండుకోవాలనుకొనే వారు ఈ భాధ్యతలోకి రావద్దని, వేరే పని చూసుకోవాలని హెచ్చరించారు.

## గజ్వేల్ పోలీస్ స్టేషన్ ను సందర్శించిన




**- గజ్వేల్ ఏసిపి పురుషోత్తం రెడ్డి-**
**- పోలీస్ స్టేషన్ చుట్టూ పరిసర ప్రాంతాలు మరియు వివిధ నేరాలలో సీజ్ చేసిన వాహనాలను పరిశీలించారు**

**గజ్వేల్ నవంబర్ 12, కరపత్రం**
వార్షిక తనిఖీల్లో భాగంగా గజ్వేల్ పోలీస్ స్టేషన్ ను సందర్శించిన గజ్వేల్ ఏసిపి పురుషోత్తం రెడ్డి ఈ సందర్భంగా గజ్వేల్ ఎసిపి పురుషోత్తం రెడ్డి మాట్లాడుతూ పోలీస్ సిబ్బందికి సర్వీస్ కు సంబంధించిన ఏవైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు.పోలీస్ స్టేషన్ మనం పని చేసే చుట్టూ పరిసర ప్రాంతాలు ఎప్పుడూ శుభ్రంగా ఉంచుకోవాలని అధికారులకు సిబ్బందికి సూచించారు.ఫిర్యాదిదారులతో మర్యాదగా మాట్లాడాలని తెలిపారు, పోలీస్ స్టేషన్కు వచ్చే ప్రతి దరఖాస్తు దారునితో సంబంధిత సీఐలు మాట్లాడి సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయాలని తెలిపారు, సీజ్ చేసిన వాహనాలను సంబంధిత వాహన యజమానులకు సాధ్యమైనంత త్వరగా అందజేయాలని సూచించారు. విపిఓ వ్యవస్థను మెరుగుపరచాలని వారంలో రెండు మూడు సార్లు గ్రామాలను సందర్శించాలని సిబ్బందికి అధికారులకు సూచించారు. ప్రతి కేసులో పారదర్శకంగా పరిశోధన కొనసాగాలని తెలిపారు. గజ్వేల్ పట్టణంలో ట్రాఫిక్ సమస్య లేకుండా చూసుకోవాలని తెలిపారు. కేడీలు బీసీలు సస్పెక్ట్ లు రౌడీలపై మరింత నిఘా ఉంచాలని తెలిపారు, అధికారులు సిబ్బంది విధి నిర్వహణలో అలసత్వం వహించవద్దని తెలిపారు, ఎన్ఫోర్స్మెంట్ వర్క్ ప్రతిరోజు నిర్వహించాలన్నారు.ముందస్తు సమాచారాన్ని సేకరించాలని, సైబర్ నేరాలు, తదితర అంశాల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు, ఇసుక, పిడిఎస్ రైస్, గంజాయి ఇతర మత్తు పదార్థాలపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ ఇన్స్పెక్టర్లు, సైదా, ముత్యంరాజు, ఎస్ఐలు యాదవ రెడ్డి, శంకర్, మరియు గజ్వేల్ పోలీస్ స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాలి..

- లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ ప్రతినిధులు
- జస్టిస్ కుమారయ్య లా కాలేజీలో నేషనల్ లీగల్ సర్వీసెస్ డే వేడుకలు




**కరీంనగర్ నవంబర్ 12 కరపత్రం**
ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాలని లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ ప్రతినిధులు సూచించారు. నేషనల్ లీగల్ సర్వీసెస్ డే పురస్కరించుకొని కరీంనగర్ శివారులోని మల్కాపూర్ గ్రామంలో ఉన్న జస్టిస్ కుమారయ్య లా కాలేజీలో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ ప్రతినిధులు మాట్లాడుతూ ఉచిత న్యాయ సేవ కార్యక్రమాలపై కూడా అవగాహన కలిగి ఉండాలని పేర్కొన్నారు. భారతదేశ న్యాయవ్యవస్థ హక్కులు విధులు అన్నింటినీ ప్రజలంతా తెలుసుకొని ఉండాలని సూచించారు. భారతదేశంలో ఉన్న చట్టాలను పూర్తిగా అధ్యయనం చేయాలని తద్వారా వాటి పూర్వపరాలు మనకు తెలిసే అవకాశం ఉంటుందన్నారు. పేద ప్రజలకు న్యాయ సహాయం అందించేందుకు లీగల్ సర్వీసెస్ అందుబాటులో ఉంటుందని తెలిపారు. పలు అంశాలపై లా కాలేజ్ విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో జస్టిస్ కుమారయ్య లా కాలేజ్ ప్రిన్సిపాల్ జలజా రెడ్డి, లైన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ అధ్యక్షుడు ముక్క శరత్ కృష్ణ, ప్రధాన కార్యదర్శి మ్యాడం శివకాంత్, కోశాధికారి బట్టు వినోద్, ప్రోగ్రాం చైర్మన్ కొండూరి అజయ్ చక్రవర్తి, ప్రకాష్ హెూల్లా, సింగం రాజు, కళాశాల సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## ప్రభాస్, పూరీ కాంబో రిపీట్..?



తెలుగు సినిమా ఇండస్ట్రీలో వన్ ఆఫ్ ది టాప్ డైరెక్టర్లలో ఒకడు పూరీ జగన్నాథ్. తన కెరీర్‌లో ఎంతో మంది యాక్టర్లకు బ్రేక్ అందించాడని ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. తాజాగా డాషింగ్ డైరెక్టర్‌కు సంబంధించిన వార్త ఒకటి నెట్టింట రౌండప్ చేస్తుంది. పూరీ గ్లోబల్ స్టార్ ప్రభాస్‌తో మరోసారి పనిచేయబోతున్నాడన్న క్రేజీ అప్‌డేట్ ఇండస్ట్రీ సర్కిల్‌లో హల్ చల్ చేస్తుంది. అయితే ఈ ఇద్దరు ఏం సినిమా చేస్తున్నారనే కదా మీ డౌటు. స్పిరిట్ ప్రాజెక్ట్. అదేంటి అనుకుంటున్నారా..? మీరు చదివింది నిజమే. ఈ సినిమాకు పూరీ డైలాగ్స్ రాస్తున్నాడట. కాప్ డ్రామా నేపథ్యంలో వచ్చిన పోకిరి, టెంపర్ డైలాగ్స్ బాక్సాఫీస్‌ను ఏ స్థాయిలో షేక్ చేశాయో ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. మళ్లీ ఇదే జోనర్‌లో రాబోతున్న స్పిరిట్ సినిమా కోసం డైలాగ్స్ రాసే విషయమై డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా ఇటీవలే పూరీని సంప్రదించగా.. గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడని ఫిలింనగర్ సర్కిల్ ఇన్ సైడ్ టాక్. ఇదే నిజమైతే కాప్ డ్రామా నేపథ్యంలో రాబోతున్న స్పిరిట్‌ను పూరీ డైలాగ్స్ మరో రేంజ్‌కు తీసుకెళ్తాయనడంలో ఎలాంటి సందేహం లేదు. ఇప్పటికే ప్రభాస్-పూరీ కాంబోలో వచ్చిన ఏక్ నిరంజన్, బుజ్జిగాడు సినిమాల్లోని డైలాగ్స్ ఎంత పాపులర్ అయ్యాయో తెలిసిందే. ఈ ఇద్దరి కాంబోలో వచ్చే డైలాగ్స్ ఎలా ఉండబోతున్నాయన్నది ప్రస్తుతానికి సస్పెన్స్ నెలకొంది.

## సుకుమార్ కోసం ఆ సినిమా ఆపేశా : దిల్‌రాజ్



తెలుగు సినిమా ఇండస్ట్రీలో వన్ ఆఫ్ ది టాప్ డైరెక్టర్లలో ఒకడు పూరీ జగన్నాథ్. తన కెరీర్‌లో ఎంతో మంది యాక్టర్లకు బ్రేక్ అందించాడని ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. తాజాగా డాషింగ్ డైరెక్టర్‌కు సంబంధించిన వార్త ఒకటి నెట్టింట రౌండప్ చేస్తుంది. పూరీ గ్లోబల్ స్టార్ ప్రభాస్‌తో మరోసారి పనిచేయబోతున్నాడన్న క్రేజీ అప్‌డేట్ ఇండస్ట్రీ సర్కిల్‌లో హల్ చల్ చేస్తుంది.అయితే ఈ ఇద్దరు ఏం సినిమా చేస్తున్నారనే కదా మీ డౌటు. స్పిరిట్ ప్రాజెక్ట్. అదేంటి అనుకుంటున్నారా..? మీరు చదివింది నిజమే. ఈ సినిమాకు పూరీ డైలాగ్స్ రాస్తున్నాడట. కాప్ డ్రామా నేపథ్యంలో వచ్చిన పోకిరి, టెంపర్ డైలాగ్స్ బాక్సాఫీస్‌ను ఏ స్థాయిలో షేక్ చేశాయో ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. మళ్లీ ఇదే జోనర్‌లో రాబోతున్న స్పిరిట్ సినిమా కోసం డైలాగ్స్ రాసే విషయమై డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా ఇటీవలే పూరీని సంప్రదించగా.. గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడని ఫిలింనగర్ సర్కిల్ ఇన్ సైడ్ టాక్.ఇదే నిజమైతే కాప్ డ్రామా నేపథ్యంలో రాబోతున్న స్పిరిట్‌ను పూరీ డైలాగ్స్ మరో రేంజ్‌కు తీసుకెళ్తాయనడంలో ఎలాంటి సందేహం లేదు. ఇప్పటికే ప్రభాస్-పూరీ కాంబోలో వచ్చిన ఏక్ నిరంజన్, బుజ్జిగాడు సినిమాల్లోని డైలాగ్స్ ఎంత పాపులర్ అయ్యాయో తెలిసిందే. ఈ ఇద్దరి కాంబోలో వచ్చే డైలాగ్స్ ఎలా ఉండబోతున్నాయన్నది ప్రస్తుతానికి సస్పెన్స్ నెలకొంది.

## ప్రేక్షకుల ముందుకు భైరవంతో మంచు మనోజ్



బెల్లంకొండ సాయి శ్రీనివాస్, మనోజ్ మంచు, నారా రోహిత్ నటిస్తున్న మోస్ట్ అవైటెడ్ క్రేజీ మూవీ 'భైరవం'. విజయ్ కనకమేడల దర్శకత్వం వహిస్తున్న ఈ భారీ బడ్జెట్ చిత్రాన్ని పెన్ స్టూడియోస్ డాక్టర్ జయంతిలాల్ గడ సమర్పణలో శ్రీ సత్యసాయి ఆర్ట్స్ బ్యానర్‌పై కెకె రాధామోహన్ నిర్మిస్తున్నారు. ఇప్పటికే ఈ మూవీ నుండి విడుదల చేసిన బెల్లంకొండ సాయి శ్రీనివాస్, నారా రోహిత్ ఫస్ట్ లుక్ లకు మంచి స్పందనను రావడమే కాకుండా హ్యూజ్ బజ్ క్రియేట్ చేశాయి. తాజాగా మేకర్స్ మంచు మనోజ్ మాస్ అవతార్‌ని ప్రజెంట్ చేస్తూ ఇంటెన్స్ ఫస్ట్ లుక్‌ను విడుదల చేశారు. 2024-11-12, 11.35.21. ఈ ఫస్ట్ లుక్‌ని గమనిస్తే.. వర్షంలో బ్లాక్ అండ్ బ్లాక్ దుస్తులలో గంభీరమైన పేస్ తో మనోజ్ యాక్షన్-ప్యాక్డ్‌గా కనిపించారు. ఈ సినిమాలో అతని పాత్ర ఎంత ఇంటెన్స్‌గా ఉండబోతుందో ఈ ఫస్ట్ లుక్‌తో అర్థమవుతోంది. ఈ యాక్షన్ పార్ట్ సినిమాలో మెయిన్ హైలైట్‌గా నిలుస్తుందని మేకర్స్ చెబుతున్నారు. నియో-నోయిర్ యాక్షన్ డ్రామాగా రూపొందుతున్న మూవీలో ప్రముఖ తారాగణం, సాంకేతిక సిబ్బంది ఉన్నారు. ఇప్పటికే విడుదలైన బెల్లంకొండ సాయి శ్రీనివాస్ లుక్, నారా రోహిత్ లుక్ లతో పాటు తాజాగా విడుదలైన మంచు మనోజ్ లుక్ సినిమాపై భారీగా అంచనాలను పెంచేవిగా ఉన్నాయి.

## అందుకే అమ్మ బయటకు రావటానికి ఇష్టపడదు : జూ.ఎన్టీఆర్



'స్టూడెంట్ నెం.1' చిత్రంతో హీరోగా అరంగ్రేటం చేసిన స్వర్గీయ నందమూరి తారక రామారావు మనవడు జూనియర్ ఎన్టీఆర్ ఆది, సింహాద్రి సినిమాతో తిరుగులేని మాస్ హీరోగా ఎదిగాడు ఇక ఆ తరువాత జూనియర్ ఎన్టీఆర్ నట ప్రస్థానం గురించి అంతా తెలిసిందే. ఆర్ఆర్ఆర్ సినిమాతో పాన్ ఇండియా హీరోగా గుర్తింపు తెచ్చుకున్న ఈ నందమూరి హీరో ఇటీవల 'దేవర' చిత్రంతో మరో ఘన విజయాన్ని తన ఖాతాలో వేసుకున్నాడు. ఈ చిత్రంలో ఎన్టీఆర్ దేవర, వరగా ద్విపాత్రాభినయంలో తన నటనతో మెప్పించాడు. నటుడిగా, డ్యాన్సర్‌గా ఎన్టీఆర్‌కు మంచి పేరుంది. ఈ తరం హీరోల్లో ఎన్టీఆర్ వన్ ఆఫ్ బెస్ట్ ఫర్‌ఫార్మర్ అనడంలో ఎటువంటి సందేహం లేదు. అయితే ఈ రోజు తాను నటనలో, డ్యాన్సుల్లో ఓ ప్రత్యేకత సంపాందించుకోవడానికి కారణం తన అమ్మే అంటున్నాడు ఎన్టీఆర్. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ " నీ కంటూ ఏదైనా స్పెషాలిటీ ఉన్నప్పుడే, నీదంటూ ఓ మార్క్ క్రియేట్ చేసుకుంటేనే నలుగురిలో గుర్తింపు వస్తుందని చెబుతుండేది. ఆమె మాటల ఇన్‌స్పిరేషన్‌తోనే కూచిపూడి నేర్చుకున్నాను. అమ్మ నుంచే అందరితో మాట్లాడటం తెలుసుకున్నా. చాలా మంది అమ్మలు తమ పిల్లల్ని ఒంటరిగా బయటికి పంపించడానికి రకరకాల కారణాలతో ఒప్పుకోరు. మా అమ్మ మాత్రం ఎక్కడికైనా ఒంటరిగా వెళ్లమనేది. ఏ విషయమైనా సొంతంగా తెలుసుకోమనేది. నాకు ఊహ తెలిసినప్పటి నుంచి ఆమెప్పుడూ నా దగ్గర తన కష్టాల్ని దాచిపెట్టలేదు. కష్టాల నడుమనే ఎదగడం గొప్పదనం అని చెబుతుండేది. కష్టపడ్డ వారే ప్రతిఫలం అనుభవించాలి అంటుండేది. అందుకే నాకు హీరోగా ఎంతటి పేరొచ్చినా అమ్మ అసలు బయటికి రాదు. కష్టం నీదే కాబట్టి ప్రతిఫలం కూడా నీదే అనేది' అని అమ్మ గురించి విశేషాలను చెప్పుకొచ్చారు ఎన్టీఆర్.

## అద్దంలో చూసుకున్నప్పుడు నిజం తెలుస్తుంది : కమల్



తమిళ కథానాయకుడు కమల్ హాసన్ తాజాగా ఓ సంచలన నిర్ణయం తీసుకున్నారు. ఇక నుంచి తన పేరుకు ముందు అభిమానంతో అందరూ పిలుచుకుంటున్న ఉలగనాయన్‌తో కానీ ఇక ఎలాంటి స్టార్ ట్యాగ్స్‌తో పిలవొద్దని, కమల్ లేదా కమల్ హాసన్ అనే పేరుతో పిలవమని అందరికి విజ్ఞప్తి చేశారు. ఇందుకు సంబంధించి ఆయన ఓ పత్రికా ప్రకటన విడుదల చేశారు. " నా నటనను మెచ్చి ఉలగనాయగన్' వంటి ఆత్మీయ ట్యాగ్‌లు అందించినందుకు ఎల్లప్పుడూ నేను కృతజ్ఞతుడిని. భవిష్యత్తులో మరిన్ని మంచి చిత్రాలను ప్రేక్షకులను అందించాలనే ఉద్దేశంతో నేను ఈ నిర్ణయం తీసుకున్నాను' అని ఆ ప్రకటనలో తెలియజేశారు కమల్‌హాసన్. అయితే నటుడిగా అత్యధిక పురస్కారలు అందుకున్న వారిలో ఈయనే అగ్ర గణ్యుడు. నటుడిగా కమల్ అందుకున్నానని పురస్కారాలు ఎవరూ అందుకోలేదు. అయితే తనని తాను ఎప్పుడూ నటుడిగా నిత్యవిద్యార్థినే అనుకునే ఈ నటుడు ఇటీవల ఓ ఇంటర్వ్యూలో తన నటన గురించి మరికొన్ని కామెంట్స్ చేశాడు. " అద్దంలో నా ముఖం చూసుకున్నప్పుడల్లా నటనలో పరిపూర్ణత వుండదనేది తెలిసిపోతుంది. నేను నటించిన కొన్ని సినిమాలు తరువాత చూసినప్పుడు మరింత బాగా నటిస్తే బాగుండేది అనిపిస్తుంది. నా మైనస్‌లు నాకు తెలిసిపోతాయి. అయితే అప్పటికి ఆ సినిమాకు అవార్డులు వచ్చి ఉంటాయి. అందరూ ప్రశంసించి ఉంటారు. అయినా ఆ పాత్ర కోసం నేను ఇంకా ఏం చేయగలనో నాకు తెలుసు. ఆ సినిమానే రీమేక్ చేసి ఆ లోపాలను సరిదిద్దుకోవాలనిపిస్తుంది. కానీ అది అంత సులువు కాదు. అందుకే నటనలో కంప్లీట్‌నెస్ అనేది వుండదు.కాకపోతే ఆ దిశగా సాధించే వరకు జర్నీ చేయాల్సిందే" అంటూ చెప్పుకొచ్చారు.

## జాన్వీకి రిస్క్ తీసుకోవడం అంటే ఇష్టం..

### నటిపై ప్రశంసలు కురిపించిన సోదరుడు



జాన్వీకపూర్‌పై ఆమె సోదరుడు అర్జున్ కపూర్ ప్రశంసలు కురిపించారు. కెరీర్‌లో రిస్క్ తీసుకోవడానికి ఇష్టపడుతుందన్నారు. అవసరమైనప్పుడు ధైర్యాన్నిస్తుందన్నారు. 'సింగం అగైన్' ప్రచారంలో భాగంగా ఇచ్చిన ఇంటర్వ్యూలో జాన్వీ, ఖుషి కపూర్‌లతో తనకున్న అనుబంధాన్ని అర్జున్ కపూర్ పంచుకున్నారు.'నాకు జాన్వీ, ఖుషి ఇద్దరిపైనా ఎంతో ప్రేమ ఉంది. వీరిలో జాన్వీతో ప్రత్యేక అనుబంధం ఉంది. ఆమె ఏ విషయంలోనైనా నిజాయతీగా ఉంటుంది. ప్రశంసలను, విమర్శలను ఒకేలా తీసుకుంటుంది. ఇండస్ట్రీలో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకోవడం కోసం ఎంతో కష్టపడుతుంది. వచ్చిన అవకాశాలు సద్వినియోగం చేసుకుంటూ.. కొత్త కథలను ఎంచుకుంటూ ప్రయోగాలు చేస్తుంటుంది. ఎక్కువ రిస్క్ తీసుకోవడానికి ఇష్టపడుతుంది. ఆమె ప్రతి నిర్ణయానికి నేను మద్దతు ఇస్తాను. ఎప్పుడూ అండగా ఉంటాను. మేమిద్దరం రోజూ ఎన్నో విషయాల గురించి చర్చించుకుంటాం. తినే ఆహారం దగ్గర నుంచి.. తర్వాత చేయనున్న ప్రాజెక్ట్ వివరాల వరకూ ప్రతిదాని గురించి మాట్లాడుకుంటాం. ఇది ఎప్పటికీ ఇలాగే కొనసాగాలి' అని అర్జున్ కోరుకున్నారు ఇక జాన్వీకపూర్ ప్రస్తుతం బాలీవుడ్, టాలీవుడ్‌లోనూ వరుస అవకాశాలు అందుకుంటున్నారు. ఇటీవలే 'దేవర'తో మంచి విజయాన్ని సొంతం చేసుకున్నారు. ఇందులో నటిస్తున్న సమయంలోనే టాలీవుడ్ స్టార్ హీరో రామ్ చరణ్ ప్రాజెక్ట్‌లోనూ అవకాశాన్ని అందుకున్నారు . బుచ్చిబాబు దర్శకత్వంలో స్పోర్ట్స్ డ్రామాగా ఇది రానుంది. మాస్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కనున్న ఈ చిత్రానికి 'పెద్ది' అనే పేరును ఖరారు చేసినట్లు తెలుస్తోంది. కోలీవుడ్ స్టార్ హీరో విజయ్ సేతుపతి ఇందులో విలన్‌గా కనిపించనున్నట్లు సమాచారం.

